# ప్రజల మాట ప్రగతి బాట

# జహీరాబాద్ నియోజకవర్గం



జహీరాబాద్‌లో కూరగాయల వ్యాపారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు



జహీరాబాద్ : మొగుడంపల్లి మండలం మిర్జాంపల్లి తండాకు చెందిన కాంగ్రెస్ నేతలకు గులాబీ కండువా కప్పుతున్న టెలికాం బోర్డు సభ్యుడు శంకర్‌నాయక్

# ఇంటింటికీ బీఆర్ఎస్

- జహీరాబాద్ నియోజకవర్గంలో గులాబీ శ్రేణుల ముమ్మర ప్రచారం
- స్థానికేతర అభ్యర్థులను ఓడించాలి
- స్థానికుడికి ఓట్లు వేసి ఆశీర్వదించండి..
- ఇచ్చిన హామీలను కేసీఆర్ నెరవేర్చుతారు
- బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే మాణిక్‌రావు



ఝరాసంగం : మాణిక్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు

జహీరాబాద్/ న్యాల్‌కల్/ ఝరాసంగం, నవంబర్ 8 : జహీరాబాద్ పట్టణంలో బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు ప్రచారం నిర్వహించారు. రోడ్లపై కూరగాయలు విక్రయిస్తున్న వ్యాపారులతో మాట్లాడి బీఆర్ఎస్‌కే ఓటు వేయాలని కోరారు. తాను స్థానికుడిని అని, నిత్యం ప్రజల వెంటే ఉంటానని, తనను గెలిపిస్తే సీఎం కేసీఆర్ సహకారంతో ప్రజా సమస్యలు పరిష్కరించడంతోపాటు అభివృద్ధి పనులు చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ అభ్యర్థులు స్థానికేతరులు అని, వారిని గెలిపిస్తే గెలిచిన తర్వాత ఇక్కడ ఉండరన్నారు. మీకు తెలిసిన వ్యక్తికి ఓట్లు వేసి ఆశీర్వదించాలని కోరారు. ప్రచారం లో ఇన్‌చార్జి దేవీప్రసాద్‌రావు, టీఎస్ఐడీసీ చైర్మన్ తన్వీర్, డీసీఎంఎస్ చైర్మర్ శివకుమార్ ఉన్నారు.

**గిరిజనుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి ★ టెలికాం బోర్డు సభ్యుడు పవార్ శంకర్‌నాయక్**

గిరిజనుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ అనేక పథకాలను అమలు చేశారని జహీరాబాద్ నియోజకవర్గ గిరిజన తండాల బీఆర్ఎస్ ఇన్‌చార్జి, టెలికాం బోర్డు సభ్యుడు పవార్ శంకర్‌నాయక్ అన్నారు. మొగుడంపల్లి మండలం మిర్జాంపల్లి తండాలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. సీఎం కేసీఆర్ తండాలను పంచాయతీలు చేసి, అభివృద్ధికి నిధులు మంజూరు చేసిందన్నారు. పోడు భూములకు పట్టా ఇచ్చారని, విద్యార్థుల కోసం గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేశారన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావును గెలిపించాలని కోరారు. మిర్జాంపల్లి తండాకు చెందిన కాంగ్రెస్ నేతలు జాదవ్ కున్నరామ్, కేతావత్ మాను, కేతావత్ సీతారం, కేతావత్ జైరామ్, బానోత్ శంకర్, కేతావత్ పురినాథ్, కేతవత్ చిమ్మన్, వడ్డే నేనావత్ అరుణ్, విజయ్, రుక్మిబాయి, సోమలిబాయి, పాండు తదితరులు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గోపాల్ బానోత్, రాంశెట్టి, శేఖర్ పవార్, లింజాజీ, హీర్ రాథోడ్, సంజీవ్ పవార్, చందర్, నరేశ్ చౌహన్, చిక్కు, భరత్, ఆనంత్ పాల్గొన్నారు.

**రేజింతల్‌లో ఇంటింటి ప్రచారం**

న్యాల్‌కల్ మండలంలోని రేజింతల్ గ్రామంలో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం చేస్తూ కొనింటి మాణిక్‌రావును గెలిపించాలని కోరారు. ప్రచారం అనంతరం జడ్పీటీసీ స్వప్నా భాస్కర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రవీందర్ నాయకులు, కార్యకర్తలతో సమావేశమై, మాణిక్‌రావును గెలిపించాలని కోరారు. ప్రచారంలో రైతుబంధు సమితిమాజీ మండలాధ్యక్షుడు నర్సింహారెడ్డి, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు షఫియొద్దీన్, ఎంపీపీ వైస్‌చైర్మన్ గౌసుద్దీన్, సర్పంచ్ శివశంకరయ్యస్వామి, నాయకులు నాగిశెట్టి, సత్యనారాయణ, గార్లపల్లి శివరాజ్, ఇసాం పటేల్, పడకంటి వెంకట్, శివరాజ్, మక్సుద్, శివస్వామి, గార్లపల్లి రాజు, ఖాదర్‌సాబ్, విఠల్‌రెడ్డి, శ్రీనివాస్, శ్రీశైలం, ముస్తాఫా, హసన్‌అలీ, సాయిఅరుణ్‌కుమార్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, సంజీవ్‌రావు, శ్రీనివాస్, బస్వరాజ్, గోపాల్ రెడ్డి, యూనుస్, ముస్తాక్, మాణెన్న, మస్తాన్ పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు**

ఝరాసంగం మండలం బర్దిపూర్, కుప్పనగర్, చీలేపల్లి, చీలేపల్లి తండాలకు చెందిన 200 మంది కాంగ్రెస్ నేతలు ఎమ్మెల్యే మాణిక్‌రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లోకి చేరారు.



న్యాల్‌కల్ : కార్యకర్తలతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎం.రవీందర్



న్యాల్‌కల్ : రేజింతల్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

# కేసీఆర్‌తోనే తండాల్లో అభివృద్ధి

- గ్రామపంచాయతీ ఏర్పాటుతో తండాలకు మహర్దశ
- ప్రచారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాణిక్‌రావు



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు

ఝరాసంగం, నవంబర్ 8 : అన్ని వర్గాల సంక్షేమాభివృద్ధే బీఆర్ఎస్ లక్ష్యమని, ఎన్నికల్లో ఆశీర్వదించాలని, అందరికీ అండగా ఉంటానని ఎమ్మెల్యే అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు అన్నారు. బుధవారం మండలంలోని మాచునూర్, బర్దిపూర్, పొట్‌పల్లి, కుప్పనగర్, కక్కర్‌వాడ, సిద్దపూర్, భోజ్యనాయక్, వనంపల్లి, చీలపల్లి, చీలపల్లి తండాల్లో ప్రజా ఆశీర్వాదసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... సీఎం కేసీఆర్ తండాలను పంచాయతీలు చేశారని, 6 శాతం రిజర్వేషన్లు 12 శాతానికి పెంచి, స్వయం పాలనను అందించారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి ఇంటికీ సంక్షేమ, అభివృద్ధి పథకాలు ఇచ్చి, దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. కాంగ్రెస్ గిరిజనులను పట్టించుకోలేదని, వారికి ఓట్లతో బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ అభ్యర్థులు స్థానికేతరులు అని, బీఆర్ఎస్ అభ్యర్థిగా తాను స్థానిక వ్యక్తి అని, ఎన్నికల్లో ఓట్లేసి ఆశీర్వదించాలని మాణిక్‌రావు కోరారు. ప్రచార కార్యక్రమాల్లో బేవరేజస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, ఎన్నికల ఇన్‌చార్జి దేవీప్రసాదరావు, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ఏర్పుల నరోత్తం, టీఎస్ఐడీసీ చైర్మన్ తన్వీర్, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, సీడీసీ చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటేశం, నాయకులు అజీజ్, హఫీజ్, నరేశ్, కృష్ణ, సిద్ధు పాటిల్, మొగులయ్య, సుభాష్‌రావు పాటిల్, గౌస్‌మియా, రాజశేఖర్, విజయ్‌కుమార్ రాథోడ్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.



వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

# చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు

- రూ. 11 లక్షల నగదు, 270 లీటర్ల మద్యం స్వాధీనం
- డీఎస్పీ రఘు, సీఐ వెంకటేశ్, ఎస్సై రామానాయుడు



హుస్సేలి గ్రామ శివారులో వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

న్యాల్‌కల్, నవంబర్ 8 : ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసులు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నారు. న్యాల్‌కల్ మండలంలోని హుస్సేల్లి, మల్గి గ్రామ శివారులోని కర్ణాటక-తెలంగాణ సరిహద్దు ప్రాంతంలో ఆంతర్రాష్ట్ర చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. ఎస్పీ రుపేశ్ ఆధ్వర్యంలో జహీరాబాద్ డీఎస్పీ రఘు, రూరల్ సీఐ వెంకటేశ్, హద్నూర్ ఎస్సై రామానాయుడు పర్యవేక్షణలో హుస్సేల్లి, మల్గి గ్రామాల్లోని చెక్‌పోస్టుల వద్ద 24 గంటల పాటు వాహనాల తనిఖీ చేస్తున్నారు. కర్ణాటక ప్రాంతం నుంచి తరలిస్తున్న మద్యం, నగదు హుస్సేలి చెక్‌పోస్టు వద్ద తనిఖీలో పట్టుబడింది. ఇప్పటి వరకు లీటర్ల 270 మద్యాన్ని, పరిమితికి మించి తరలిస్తున్న రూ. రూ.11 లక్షల నగదును చేసుకున్నారు. మిర్జాపూర్(ఎన్), రేజింతల్, గుంజోట్టి గ్రామాలను సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించారు. ఇప్పటి వరకు 150 మంది పాత నేరస్తులను బండోవర్ చేశారు. ఎన్నికల సందర్భంగా అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు.

# కేసీఆర్ మాత్రమే సెక్యులర్ సీఎం

- హజ్ కమిటీ చైర్మన్ సలీమ్
- కోహీర్‌లో మైనార్టీలతో సమావేశం

కోహీర్, నవంబర్ 8 : దేశంలో తెలంగాణ సీఎం కేసీఆర్ మాత్రమే సెక్యులర్ సీఎం అని హజ్ కమిటీ చైర్మన్ మహ్మద్ సలీమ్ అన్నారు. బుధవారం కోహీర్‌లోని ఎస్ఎస్ ఫంక్షన్ హాలులో మైనార్టీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సలీమ్ మాట్లాడుతూ రాష్ట్రంలో మైనార్టీల విద్యాభివృద్ధికి 204 గురుకుల పాఠశాలు ప్రారంభించారన్నారు. మిగతా రాష్ట్రాల్లో ఎప్పటికీ గొడవలు జరుగుతుంటాయని, తెలంగాణలో అన్ని మతాల పండుగలకు ప్రాధాన్యమిస్తున్నారని తెలిపారు. నిరంతర కరెంట్, ఇంటింటికీ తాగునీరు ఇస్తున్న ప్రభుత్వానికి ముస్లింలందరూ అండగా నిలబడాలని కోరారు. కారు గుర్తుకు ఓటు చేసి ఎమ్మెల్యే మాణిక్‌రావును గెలిపించాలన్నారు. పారిశ్రామిక అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ తన్వీర్ మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ ముస్లింలకు బడ్జెట్‌లో రూ.2,200కోట్లు కేటాయించారన్నారు. జహీరాబాద్‌లో ముస్లిం శ్మశాన వాటికకు 20 ఎకరాల స్థలం, హజ్ భవన నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన అభ్యర్థి చంద్రశేఖర్‌కు గుణపాఠం చెప్పాలన్నారు. సమావేశంలో ఎన్నికల ఇన్‌చార్జి రామకృష్ణారెడ్డి, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు వహీద్, మాజీ పట్టణాధ్యక్షుడు ఇఫ్తికర్, మాజీ మండలాధ్యక్షుడు ఉమర్ అహ్మద్, నాయకులు అన్నాన్ జావీద్, జావీద్, కలీం, సావూద్, అస్లాం, వాజిద్, సాలేబాబా, మొల్లయ్య, వాసునాయక్, రాములునేత, సుభాశ్‌రెడ్డి ఉన్నారు.

**కార్యకర్తలు కలిసిమెలిసి పని చేయాలి**

కోహీర్‌లో బీఆర్ఎస్ కార్యాలయాన్ని హజ్ కమిటీ చైర్మన్ మహ్మద్ సలీమ్ ప్రారంభించారు. కార్యకర్తలు కలిసిమెలిసి పని చేసి, కేసీఆర్‌ను మూడోసారి సీఎం చేయాలని కోరారు. కాంగ్రెస్, బీజేపీతో ప్రజలకు ఒరిగేదేమీలేదన్నారు.





కోహీర్ : మైనార్టీల సమావేశంలో మాట్లాడుతున్న హజ్ కమిటీ చైర్మన్ సలీమ్, సమావేశానికి హాజరైన మైనార్టీలు